4. క్రీస్తు మత ప్రబోధకులు స - మస్త శిష్యులు కూడుదు రచట = వాస్తవ స్థితు లెరుఁగఁబడిన - వలనను విడఁబడుదు రంద ॥రయ్యో॥

5. శిష్టులు దుష్టులు కూడుదు రచట - స్నేహవంతు లందుఁ గలియుదు = రిష్టము గాని భిన్నులగుచు - నిఁక మరి యెన్నటికిఁ గూడ ॥రయ్యో॥

6. అల పిశాచి పాపు లందరు - నడుపు కర్తకు భిన్ను లగుచు = పలుగొరుకుల నిత్య నరక - బాధల పాల్బడక పోరు ॥అయ్యో॥

7. సాధు సజ్జనంబు లెల్ల - సకల దూతలతోడఁ గూడి = మోదముతో - ప్రభుని వెంట - ముక్తి కేగి నిత్యులగుదు = రాహా యిది యెంత విజయము ప్రభు తీర్పు వేళ - నాహా యిది యెంత విజయము ॥అయ్యో॥

- పురుషోత్తమ చౌధరి

## 231 క్రీస్తు శరణు గోరుట

రా - ముఖారి (చాయ: నాదు వచ్చినట్లు గాదు) తా - ఆది

ఓహోహో మా యన్నలారా - యుద్యోగింపండి = యిపుడే - [1]త్రాహి త్రాహి యనుచుఁ క్రీస్తుని - దయను గోరండి ॥ఓహో॥

1. అంత్యదినము నాటి బాధ - లాలకించండి = నరక - ప్రాంతమునకుఁ బోకమునుపే - ప్రభువును వేడండి ॥ఓహో॥

2. మింట ప్రభువు [2]తేజోమయమౌ - మేఘారూఢుండై = యగ్ని - మంట వీను సింహాసనము - నంటి కూర్చుండు ॥ఓహో॥

3. అంధకారమగును సూర్యుఁడా దినమందు = [3]కుముద- బాంధవుడు మిగుల రక్త- వర్ణము నొందును ॥ఓహో॥

4. కదు భీతిగ సర్వసృష్టి - కంపించుచు నుండున్ = భూమి [4]కదలి [5]యభ్రము తాపమున - కరిగి పోవుచుండున్ ॥ఓహో॥

5. నరక ప్రచండాగ్ని గుండ - మరదై గన్పడును = దానిఁ - జొరక మరి యే తెరువు పాపా - త్ములకు గలుగును ॥ఓహో॥

[1]రక్షించుము. [2]తేజోవికారము. [3]చంద్రుడు. [4]సముద్రము. [5]ఆకాశము.



6. ప్రేమతో నడిగెదను నా - ప్రియబంధువులార = మీర - లామహా దినమందున దిరమై - యట నిలువంగలర ॥ఓహో॥

7. కామక్రోధ లోభమోహ - గర్వగుణములను = మీరు - ప్రేమించి చేసితిరి గద - పెక్కు విధములను ॥ఓహో॥

8. కల్లలాడుచుడి ప్రొద్దుఁ - గడుపుచుంటిరే = యింక - చిల్లర వేల్పుల పూజ - చేయుచుంటిరే ॥ఓహో॥

9. ప్రకటంబుగ నైన మరి [1]గు - ప్తస్థల మందైన = చేయు - సకల క్రియలు ప్రభువున కెఱుక - సంపూర్ణముగాను ॥ఓహో॥

10. జాతి గోత్రమడుగఁ బోడు - సర్వేశ్వరుండు = క్రియల - రీతి మనసు మాత్రమె విచా - రించు ప్రభువతఁడు ॥ఓహో॥

- పురుషోత్తము చౌదరి

## 232 పాపాత్ముల యొక్క శిక్ష

రా - పంతువరాళి (చాయ: ఇదుగో గొఱ్ఱెల కాపరి) తా-ఆట

కోప దినము వచ్చును - పాపుల గుండె - పగులు కాలము వచ్చును = శ్రీ పాల యేసుని - దాపునఁ జేరక - మాపు రేపులు మహ - పాపులకును గొప్ప ॥కోప॥

1. భువిలో రాల కఱ్ఱల - పూజలఁజేయు - చవి దేవుండ్లని చెప్పెడి = అవిగాక తమవంటి - నరులదేవుండ్లని - యవివేకముగ నమ్ము - నరులందరికి నెంతో ॥కోప॥

2. నరహంతుకులు దొంగలు - వ్యభిచారులు - మరి యబద్ధికు లందఱు ఇరుగు పొరుగు వారి - నిఁక మోసములు చేయు - నరులందఱు చెడ్డ నరకములోఁ బడునట్టి ॥కోప॥

3. ఆట పాటలవల్లను - పాపము చాల - వేటాడుకొను వారలు = బూటకముల వారలు - భువిలో యక్షిణిగాంఢ్రు - మాటలాడక యగ్ని - మడుగులో బడి కాలే ॥కోప॥

[1]రహస్యమైన.